# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
గురువారం
07-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah


## రైతులకు అండగా రైతునేస్తం



వివరాలు 02లో..

## నదీగర్భ మెట్రో ప్రారంభం



- మమతతో కలసి జెండా ఊపిన మోడీ
- మెట్రోలో ప్రజలకు అభివాదం

**కెరటం న్యూస్, కోల్‌కతా-మార్చి6:**

దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలును ప్రధాని మోదీ బుధవారం కోల్ కతాలో ప్రారంభించారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద హుగ్లీ నది దిగువన రైలు మార్గాన్ని నిర్మించారు. మిగతా 2లో..



## టచ్‌చేసి చూడండి..
# అగ్ని కణికలైతరు

### బీఆర్ఎస్, బీజేపీలవి దుర్మార్గపు రాజకీయాలు

- మేం బాధ్యతతో వ్యవహరిస్తుంటే.. సన్నాసుల్లా విమర్శిస్తున్నారు
- రాష్ట్రానికి సహకరించకపోతే కేంద్రానికి చాకిరేవు పెడతా..
- రాష్ట్రంలో పదేళ్లు మేమే అధికారంలో ఉంటాం..
- 'పాలమూరు ప్రజాదీవెన' బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి

**కెరటం న్యూస్, మహబూబ్‌నగర్, మార్చి 6:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదంటూ విమర్శిస్తున్న వారిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ మైదానంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' సభలో ప్రసంగిస్తూ ఈ అంశంపై సీఎం నిప్పులు చెరిగారు. 'ఎవడన్న టచ్ చేసి చూడండి. మా పాలమూరు బిడ్డలు అగ్ని కణికలైతరు.. మానవ బాంబులైతరు.. మిగతా 2లో..



## తెలంగాణలో ఏక్‌నాథ్ షిండేలా
# రేవంత్‌రెడ్డి

- మోడీపై రేవంత్ ప్రశంసలే నిదర్శనం..
- కేసీఆర్ చెప్పిన విధంగానే ఖమ్మంలో నీళ్ల ట్యాంకర్లు తిరుగుతున్నాయి
- రేవు వద్దిరాజు రవిచంద్ర సన్మాన సభ, కెసిఆర్‌కు కృతజ్ఞత సభ..
- ఈ సభకు మాజీ మంత్రి కేటీఆర్ రాక..
- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మొన్న ఆదిలాబాద్ జిల్లాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును చూస్తే రేవంత్ రెడ్డిలో ఏక్‌నాథ్ షిండే కనిపిస్తున్నాడని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూదన్ అన్నారు. గతంలో మహారాష్ట్ర, అస్సాంలో ఇలానే మాట్లాడిన వారు పార్టీ మారి మోడీ కు పద్ధతు పల్లకిన వారేనని ప్రజలు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ నరేంద్ర మోడీని విమర్శిస్తుంటే... రేవంత్ రెడ్డి మాత్రం నరేంద్ర మోడీ మేరా బడా భాయ్ అంటూ చెప్పటంలో మిగతా 2లో..




## నేడు ఖమ్మంకు కేటీఆర్, నామ

- పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎంపీ నామ

**ఖమ్మం, మార్చి 06 కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్టీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో కలిసి ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. మిగతా 2లో..



## మెల్‌బోర్న్ లైబ్రరీని సందర్శించిన సీపీఐ(ఎం) నేత నున్న

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్ర రాజధాని మెల్‌బోర్న్ నగరంలోని రాష్ట్ర గ్రంథాలయాన్ని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి కా.నున్న నాగేశ్వరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కా.నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ గ్రంథా మిగతా 2లో..





## ఎల్‌ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ ఆందోళన

- కాంగ్రెస్ నిర్ణయంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు

**కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి6:**

ఎల్‌ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష బిఆర్ఎస్ ఆందోళనకు దిగింది. గతంలో ఎల్‌ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు మిగతా 2లో..




### 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బిజెపిని
# ఓడించండి

- సీపీఐ ఎంఎల్ మాస్ లైన్
- మూడు విప్లవ సంస్థల సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా 3 రోజుల చారిత్రాత్మక ఐక్యతా సదస్సు..

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

గొప్ప తెలంగాణ సాయుధ పోరాటం (1946-51) మరియు నక్సల్బరీ తరహా విప్లవాత్మక ప్రజా పోరాటానికి కేంద్రమైన ఖమ్మంలో జరిగిన సీపీఐ ఎంఎల్ విప్లవాత్మక చొరవ, పీసీసీ సీపీఐ ఎంఎల్, మార్చి 5 సాయంత్రం విజయవంతంగా ముగిసింది. కొత్త పార్టీ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఏకంగా అఖిల భారత శ్రామికవర్గ మిగతా 2లో..



# ఆగస్టు 7, 8న గ్రూప్-2

- అక్టోబర్ 21నుంచి గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు
- నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు
- ఆయా పరీక్షలకు వారం రోజుల ముందు నుంచీ హాల్‌టికెట్ల జారీ
- షెడ్యూల్ విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ

**కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి 6:**

రాష్ట్రంలో గ్రూప్-1, 2, 3 కేటగిరీ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వేగవంతమైంది. ఆయా ఉద్యోగ పరీక్షల నిర్వహణకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. ఏడాది చివరినాటికల్లా గ్రూప్ సర్వీసులకు మిగతా 2లో..



## పవన్ కళ్యాణ్, చంద్రబాబు భేటీ

- ఉమ్మడి అంశాలపై ఇరు నేతల చర్చలు
- చంద్రబాబును కలుసుకున్న పలువురు టిడిపి నేతలు

వివరాలు 02లో..

# పవన్ కళ్యాణ్, చంద్రబాబు భేటీ

కెరటం న్యూస్, అమరావతి-మార్చి6:

టీడీపీ అధినేత చంద్రబాబు , జనసేన అధినేత పవన్ కల్యాణ్ ల మధ్య భేటీ ముగిసింది. వీరిద్దరి మధ్య ముఖ్యంగా మూడు అంశాలపై గంటన్నర పాటు చర్చలు జరిగాయి. ఎన్డీఏ లో చేరిక, బీజేపీ తో సీట్ల సర్దుబాటు, ఢిల్లీ పర్యటనపై ప్రధానంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనసేనకు ఇచ్చిన సీట్లు, రెండు పార్టీల మధ్య సమన్వయం వంటి అంశాలపై కూడా చర్చలు జరిగాయని సమాచారం. సమన్వయం కోసం ఒక కమిటీ వేస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా చర్చలు జరుగుతున్నాయి. బీజేపీతో సీట్ల సర్దుబాటుపై చర్చల తరువాత మొత్తం సీట్లను ఒకేసారి ప్రకటించాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. మూడవ ఉమ్మడి సభ ఎక్కడ ఏర్పాటు చేయాలనే అంశంపై కూడా సమాలోచనలు జరుగుతున్నాయి. ఉమ్మడి మేనిఫెస్టో వెంటనే సిద్ధం చేసి విడుదల చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ క్రమంలోనే చంద్రబాబు ఢిల్లీకి వెళ్లనున్నారు. మరోవైపు టీడీపీ అధినేత చంద్రబాబు వద్దకు ఆశావహులు క్యూ కట్టారు. రెండో జాబితా సిద్ధమవుతోందన్న వార్తల నడుమ తీవ్ర ఉత్కంఠ నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆశావహులంతా చంద్రబాబు నివాసానికి వెళ్లి ఆయన్ను కలుస్తున్నారు. చంద్రబాబు నివాసానికి కళా వెంకట్రావు, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, గుమ్మనూరు జయరాం. గౌతు శివాజీ, బండారు అప్పలనాయుడు వచ్చి ఆయన్ను కలిశారు. కళా వెంకట్రావు ఎచ్చెర్ల స్థానాన్ని ఆశిస్తున్నారు. సర్వేపల్లి నుంచి సోమిరెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. కళా వెంకట్రావు, సోమిరెడ్డికి ఇప్పటి వరకూ క్లారిటీ అయితే రాలేదు. ఇక గౌతు శివాజీ కుమార్తె గౌతు శీరిష వచ్చేసి పలాస టికెట్ ఆశిస్తున్నారు. బండారు సత్యనారాయణ మూర్తి పెందుర్తి టికెట్ ఆశిస్తున్నారు. రామ్మోహనాయుడు వెంట చంద్రబాబు నివాసానికి బండారు అప్పలనాయుడు వచ్చారు. గుమ్మనూరు జయరాం.. గుంతకల్లు స్థానం ఆశిస్తున్నారు. గుమ్మనూరుకు వ్యతిరేకంగా గుంతకల్లులో టీడీపీ కేడర్ ఆందోళన నిర్వహిస్తోంది. రెండో విడత అభ్యర్థుల జాబితాలో తమ పేర్లు ఉంటాయని కళా వెంకట్రావు, గుమ్మనూరు ఆశిస్తున్నారు.

# ఎల్ఆర్ఎస్‌పై బీఆర్ఎస్ ఆందోళన

(మొదటి పేజీ తరువాయి..)

భగ్గుమన్నాయి.. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు. ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆందోళన బాట పట్టింది. ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నిరసనలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ ధర్నాకు దిగింది. ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే వివేకనంద గౌడ్ , సికింద్రాబాద్ పార్లమెంట్ ఇంఛార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, నగర నేతలు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే తలసాని మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌ను రద్దు చేసే వరకు వదిలి పెట్టేదిలేదన్నారు. 25 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం మోపేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. పేదలపై రూ.20 వేల కోట్లు ఆర్థిక భారం పడుతుందన్నారు. పేదలను దోచుకునేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ రద్దు చేసే వరకు కాంగ్రెస్2ను వదిలి పెట్టే ప్రసక్తే లేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. మరోవైపు ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా జీహెచ్ఎంసీ ముందు సిటీ ఎమ్మెల్యేల ఆందోళనకు దిగారు. ఎలాంటి ఫీజు లేకుండా ఎల్ఆర్ఎస్ అమలు చేయాలంటూ డిమాండ్ చేశారు. ప్లకార్డులు పట్టుకొని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసనకు దిగారు. దీంతో భారీగా పోలీసుల మోహరించారు. ఇకపోతే జిల్లాల్లో ఎమ్మెల్యేలు, మాజీమంత్రులు ఆందోళనలో పాల్గొన్నారు.

# మెల్‌బోర్న్ లైబ్రరీని సందర్శించిన సీపీఐ(ఎం) నేత నున్న

(మొదటి పేజీ తరువాయి..)

లయం విశాలమైన ఐదు అంతస్తుల భవన సముదాయం లో ఉన్నదనీ, ఇది అతి పెద్ద పుస్తక బాంఢాగారమని అన్నారు. ఇక్కడ అరుదైన, ఎంతో విలువైన అనేక భాషల, అతిపురాతనమైన, ఆధునిక గ్రంథాలు ఉన్నాయని అన్నారు. ఇది అతి పెద్ద డిజిటల్ లైబ్రరీ కూడ , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తో, ఆధునిక సౌకర్యాలు కలిగి ఉనది. రీడింగ్ ట్యాబ్ లు, కంప్యూటరు పాఠకులకు, పరిశోధకులకు అందుబాటులో ఉంది, క్రీ:శ: 430 సంవత్సరాల నాటి బైబిలు వ్రాతపతి ఇప్పటికీ భద్రంగా ఉండటం ఆశ్చర్యకరమైన విషయమన్నారు.

# రైతులకు అండగా రైతునేస్తం

## - కార్యక్రమానికి సిఎం రేవంత్ శ్రీకారం



కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి6:

రైతులకు సూచనలు,సలహాలు ఇస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమమే 'రైతు నేస్తం'. దశలవారీగా 3 సంవత్సరాల్లో 2,601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకోసం రూ. రూ.97 కోట్లు కేటాయించారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ. 4.07 కోట్లు విడుదల చేసింది ప్రభుత్వం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చలు జరపనున్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవటం, తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవటానికి అవకాశం ఉంటుంది. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం కార్యక్రమం అమలవుతుంది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమం చేపట్టింది.

# టచ్ చేసి చూడండి.. అగ్నికణికలైతరు..

(మొదటి పేజీ తరువాయి..)

ఎవడన్న మిగుల్తడేమో నేను చూస్త. అనుకుంటన్నరేమో, తమాషా చేస్తున్నరేమో.. వాన్నో వీన్నో సందులల్ల సక్కలగుల వెట్టి ఏదో చేద్దామని. ఒక్కొక్కన్ని పండవెట్టి తొక్కి పేగులు తీస్కొని మెడల ఏస్కొని ఊరేగుతం బిడ్డా ఎవడన్నా ఈ ప్రభుత్వం మీదకొస్తే. ఆషామాషీగా అల్లాటప్పగా ఒచ్చినోళ్లం కాదు బిడ్డా.. నల్లమల్ల అడవి నుంచి తొక్కుకుంట తొక్కుకుంట.. ప్రగతి భవన్‌లో ఉన్న నిన్ను కంచెలు బద్దలు కొట్టి బజార్ల కీడ్చినం' అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వచ్చే పదేళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు. 1994 నుంచి 2004 వరకు టీడీపీ, 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్, 2014 నుంచి 2023 వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నాయని, తాజాగా అధికారంలోకి వచ్చిన తమ పార్టీ కాంగ్రెస్ మరోసారి పదేళ్లు అధికారంలో ఉంటుందని చెప్పారు. ప్రజాదీవెనసభలో లోక్‌సభ ఎన్నికలతోపాటు, ఉమ్మడి పాలమూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలకు సీఎం రేవంత్‌రెడ్డి శంఖారావం పూరించారు.

బీఆర్ఎస్ నేతలు పదేళ్లు అధికారంలో ఉండి పందికొక్కుల్లా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారని.. తాము మాత్రం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే పలు గ్యారెంటీలను అమలు చేస్తూ ముందుకెళు‌‌న్నామని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కాకిలెక్కలు చెప్పుకుంటూ.. భ్రమలు కల్పిస్తూ.. ఎన్నో చిక్కుముడులు వేస్తే.. వాటిని తాము విప్పుతున్నామన్నారు. బీఆర్ఎస్ అంటే ఏమిటో తెలుసా అని ఒకాయన తనను అడిగారని, తాను భారత రాష్ట్ర సమితి అని చెబితే.. కాదు కాదు.. బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి అని చెప్పారని సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీశ్‌రావులను చూస్తే అలాగే అనిపిస్తోందన్నారు. ఎస్సీల వర్గీకరణ కాంగ్రెసతోనే సాధ్యమని, ఇప్పటికే మంత్రి దామోదర రాజనర్సింహ సారథ్యంలో ఆ దిశగా పనిచేస్తున్నామని తెలిపారు. కానీ పదేళ్లు మాదిగలను వంచించి, మోసగించిన దొర దగ్గరకు వెళ్లడం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు న్యాయమా? అని ప్రశ్నించారు. దేశ ప్రధాని తెలంగాణకు వస్తే ఆయనను గౌరవించానని, రాష్ట్రానికి కావాల్సిన నిధులను, పనులను అందరి ముందే అడిగానని.. అంతేగానీ, చెవిలో గుసగుస పెట్టి, తలుపులు మూసి, కడుపులో తలకాయ పెట్టలేదని సీఎం పేర్కొన్నారు. కేంద్రంతో ఘర్షణ ఉంటే రాష్ట్రానికి, ప్రజలకు నష్టం కలుగుతుందనే భావనతోనే ప్రధాని మోదీని సముచితంగా గౌరవించానని, కానీ అడిగిన నిధులు, పనులు మంజూరు చేయకపోతే చాకిరేవు పెట్టే బాధ్యత కూడా తానే తీసుకుంటానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు దూలం లెక్క పెరిగిండు కానీ దూడకున్నంత బుద్ధి కూడా లేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చి 90 రోజులే అవుతోందని, ఇంతలోనే ఏం చేశారని అడుగుతున్న వారు.. 3,650 రోజులు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న మోదీ, కేడీ పాలమూరుకు జాతీయ హోదా ఇచ్చారా? కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు పూర్తిచేశారా? అని ప్రశ్నించుకోవాలన్నారు. కరీంనగర్‌లో చావు తప్పి కన్ను లొట్టబోయి పాలమూరుకు వస్తే ఆ బేకార్‌గాన్ని ఇక్కడి ప్రజలు గెలిపించారని, కానీ, ఇప్పుడు పాలమూరు బిడ్డ సీఎం అయితే చూసి ఓర్వలేకపోతున్నాడని రేవంత్ తీవ్ర విమర్శలు చేశారు.

అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 10 లక్షల ఆరోగ్య శ్రీ పెంపు, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్, ఆడబిడ్డల కోసం రూ.500లకే గ్యాస్ సిలిండర్ పథకాలను ప్రారంభించామని, నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున నిర్మించబోయే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఈ నెల 11వ తేదీన ప్రారంభించబోతున్నామని సీఎం ప్రకటించారు. ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని, 30 వేల ఉద్యోగాలు ఇవ్వడంతోపాటు 11 వేల పైచిలుకు ఉద్యోగాలకు డీఎస్సీ నోటిఫికేషన్, 565 ఉద్యోగాల కోసం గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేశామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. ఇదంతా తమ పనితీరుకు నిదర్శనమన్నారు. తాను తాగుబోతు తిరుగుబోతును కాదని ఎప్పుడూ హోష్‌లో ఉండి జోష్‌తో పని చేస్తానని తెలిపారు. కొడుకును సీఎం చేద్దామనుకుంటే పాలమూరు పిలగాడు వచ్చిండని కేసీఆర్‌కు జలసీ వచ్చిందని విమర్శించారు. హరీశ్ తన మామకు ఒంట్లో మంచిగ లేక అసెంబ్లీకి రాలేదని చెప్పిండని, మరి అలాంటోడు నల్గొండకు గాడ్దులను కాయడానికి పోయారా? అని విమర్శించారు.

పాలమూరుకు ప్రత్యేక ప్రణాళిక...

'నల్లమల బిడ్డనైన నన్ను 2006లో మిడ్జిల్ జడ్పీటీసీగా, 2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా, 2009, 2014, 2023లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గుండెల్లో పెట్టుకుని గెలిపించుకున్న పాలమూరు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఇది జరుగుతోంది' అని సీఎం వెల్లడించారు. ప్రజలు విశ్వాసంతో తమను గెలిపించారని, వారి నమ్మకం వమ్ముకాకుండా తనతోపాటు మంత్రులు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ 14 స్థానాలు గెలవడం ఖాయమ చెప్పారు.

# తెలంగాణలో ఏక్‌నాథ్ షిండేలా రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

వెనక ఆంతర్యం ఏందో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ హయాంలో ఎల్ఆర్ఎస్ స్కీమ్ ఏర్పాటు చేస్తే గతంలో ప్రతిపక్షంలో ఉన్న నేతలు ఇప్పుడు మంత్రులు ఎల్ఆర్ఎస్ స్కీం పై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 80 రోజులు దాటుతున్న ఇప్పటివరకు పెన్షన్, రైతుబంధు అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత నుండి ఇప్పటివరకు పెన్షన్ ఎందుకు వేయలేదని జిల్లాలో ఉన్న మంత్రులు సమాధానం చెప్పాలన్నారు. నాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేసీఆర్ సభలో కాంగ్రెస్ మాటలు నమ్మితే ఖమ్మంలో నీళ్ల ట్యాంకులు తిరుగుతాయని చెప్పిన విధంగానే నేడు పలు విధులలో నీళ్ల ట్యాంకులు తిరుగుతున్నాయని ఆయన విమర్శించారు. రాబోయే వేసవి కాలంలో కరెంటు పోతలు ఉంటాయని ఇన్వర్టర్ తప్పవని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో బీసీలకు పక్షపాతిగా కేసీఆర్ నిలిచారని దానికి నిదర్శనంగానే వద్దిరాజు రవిచంద్ర కు రెండోసారి రాజ్యసభ టెర్మిట్ చేయడం జరిగిందన్నారు. ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నామా నాగేశ్వరరావును అభ్యర్థి ఖరారు చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రేపు ఖమ్మం నగరంలోని మామిళ్లగూడెం ప్రాంతంలో గల వివిసి ఫంక్షన్ హాల్ లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సన్మాన సభ, కెసిఆర్ కృతజ్ఞత సభ ఉంటుందన్నారు, సాయంత్రం బైపాస్ రోడ్ లోని చెన్నై షాపింగ్ మాల్ పక్కన స్థలంలో గాయత్రి రవి, బిఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఎన్నికల శంఖారావం పూరిస్తారని తెలిపారు. ఈ సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్నారని వీఆర్ఏ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. విలేకరుల సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకట రమణ, బొమ్మెరి రామ్మూర్తి, డొకపర్తి సుబ్బారావు, లింగ పోయిన సతీష్, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నదీగర్భ మెట్రో ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి..)

ఇందుకోసం రూ.120 కోట్ల ఖర్చు చేశారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మధ్య 16.6 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించారు. 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంది. హౌవ్‌డా మైదాన్ నుంచి ఎస్‌ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలో ఈ దూరాన్ని మెట్రో రైలు 45 సెకన్లలో పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు. ఈ సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. హౌవ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణం కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని కలిగించనుంది. కోల్‌కతాలోని మరిన్ని మెట్రో మార్గాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. హౌరా మైదాన్-ఎస్ప్లానేడ్ మెట్రో మార్గం, కవి సుభాస్-హమంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా-మజెర్‌హట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్- రాంవాడి మెట్రో మార్గం వంటి తదితర మెట్రో లైన్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. మెట్రోలో ప్రయాణిస్తూ మరో మెట్రోలోని ప్రయాణికులకు అభివాదం చేశారు ప్రధాని మోదీ. మోదీతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పలువురు మెట్రో అధికారులు రైల్‌లో ఉన్నారు. మార్చి 7 నుంచి ఈ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కోల్‌కత్తాలో ఓ కీలక ప్రాజెక్ట్‌ని గతేడాదే ప్రారంభించారు ప్రధాని మోదీ. గతేడాది ఏప్రిల్‌లో అండర్ వాటర్ టన్నెల్‌లో ట్రైన్ సర్వీస్‌లను ప్రారంభించారు. ఇది కూడా భారత్‌లో తొలిసారి. ఇవి ప్రధాని మోదీ కోల్‌కత్తా ప్రజలకు ఇచ్చిన కానుకలు అంటూ బీజేపీ ప్రచారం చేస్తోంది. ఎన్నో ఏళ్ల నుంచి కలగా ఉండిపోయిన ఈ ప్రాజెక్ట్‌ని సాకారం చేసుకున్నామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రధాని మోదీ రూ.15,400 కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు శంకుస్థాపన చేశారు. గత ఐదు రోజుల్లో రెండోసారి ప్రధాని మోదీ కోల్ కతా వచ్చారు. రూ.15,400 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారు. ఆ తర్వాత ఉత్తర 24 పరగణ జిల్లాలో గల బరాసత్ వద్ద బహిరంగ సభలో ప్రధాని మోదీ ప్రసంగిస్తారు. బరాసత్, సందేశ్ ఖాళి లోక్ సభ నియోజకవర్గ పరిధిలో ఉంటుంది. టీఎంసీ నేత షేక్ షాజహాన్ ఇష్యూకి సంబంధించి బెంగాల్‌లో రగడ నెలకొంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ బరాసత్‌లో ప్రసంగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి..

(మొదటి పేజీ తరువాయి..)







కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు కృషి చేస్తామని, ఐక్యంగా పోరాడాలని, తక్షణ కర్తవ్యంగా అన్ని ఫాసిస్టు వ్యతిరేక శక్తులతో ఏకమై 2024 ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ను ఓడించాలని ప్రతిజ్ఞ చేసింది. ప్రతినిధులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఈ మూడు పత్రాలు - కొత్త ప్రజాస్వామ్య విప్లవం, పార్టీ రాజ్యాంగం మరియు రాజకీయ తీర్మానం అనే మూడు పత్రాలను సమావేశం ఆమోదించింది. 21 మంది సభ్యుల సెంట్రల్ కమిటీ, 9-సభ్యుల పొలిట్‌బ్యూరో మరియు 3-సభ్యుల కంట్రోల్ కమీషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాకూర్ (పశ్చిమ బెంగాల్) ప్రధాన కార్యదర్శిగా మరియు కామ్రేడ్ సుభాష్ దేబ్ (త్రిపుర) మరియు కామ్రేడ్ పోటు రంగారావు (తెలంగాణ) సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. సమావేశం ఈ క్రింది తీర్మానాలను ఆమోదించింది. జియోనిస్ట్ ఇజ్రాయెల్ రాజ్యం ద్వారా జరిగిన మారణహోమ దురాక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలతో కలిసి నిలబడండి. మణిపూర్‌లో మెయిటీకి వ్యతిరేకంగా ఫాసిస్ట్ బిజెపి-ఆర్ఎస్ఎస్ పాలన ప్రాయోజిత హింసను ఖండించండి. కామ్రేడ్ జి ఎన్ సాయిబాబా మరియు ఇతరులపై కేసును ముంబై కొట్టివేసిందని ఎక్స్ప్రెస్ బిగ్ రిలీఫ్ అతను చాలా సంవత్సరాలుగా నిర్బంధించబడినందుకు భారత ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని హైకోర్టు మరియు మేము డిమాండ్ చేస్తున్నాము. భారతీయ సమాజంలోని శ్రామిక, కర్షకులు, అణగారిన వర్గాల ప్రజలందరి పోరాటాలకు అండగా నిలవాలని నిర్ణయించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్థాపన కోసం తెలుగు ప్రజలు కూడా తమ ప్రాణాలను అర్పించిన ప్రైవేటీకరణను వ్యతిరేకించండి. యూఏపీఏ, ఏఎఫ్ ఎస్ పీఏ వంటి అన్ని క్రూరమైన చట్టాలను వ్యతిరేకించండి. కొత్త పార్టీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, జారండ్, అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశాలో కార్యవర్గాలను కలిగి ఉంది.

# నేడు ఖమ్మంకు కేటీఆర్, నామ

(మొదటి పేజీ తరువాయి..)

ఉదయం 10 గంటలకు మామిళ్ల గూడెంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో ఖమ్మం పార్లమెంట్‌కు సంబంధించిన ఏడు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్తో కలిసి నామ పాల్గొంటారు.అలాగే సాయంత్రం 4.30 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్ లోని గాయత్రి గ్రౌండ్ లో జరిగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందన , కృతజ్ఞత సభలోను, స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో నామ నాగేశ్వరరావు పాల్గొంటారు.ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బండి పార్థసారధి రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అన్ని నియోజకవర్గాలకు చెందిన పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు కార్యకర్తలు హాజరయ్యే ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

# ఆగస్టు 7, 8న గ్రూప్-2

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధించి అన్నిరకాల అర్హత పరీక్షలను పూర్తి చేసేలా ఈ షెడ్యూల్‌ను రూపొందించింది. ఇటీవల గ్రూప్-1 పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసిన టీఎస్‌పీఎస్సీ.. ప్రిలిమినరీ పరీక్షను ఈ ఏడాది జూన్ 9న నిర్వహిస్తామని ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ గ్రూప్-1 నోటిఫికేషన్‌కు సంబంధించిన మెయిన్స్ పరీక్షలను అక్టోబర్ 21వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు తాజాగా వెల్లడించింది. ఇక పెండింగ్‌లో ఉన్న గ్రూప్-2, గ్రూప్-3 అర్హత పరీక్షల తేదీలను కూడా ఖరారు చేసింది.

పెండింగ్‌లో ఉన్న పరీక్షల్లో..

టీఎస్‌పీఎస్సీ 2022 డిసెంబర్‌లో గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చింది. గత ఏడాది ఫిబ్రవరి నాటికి దరఖాస్తుల స్వీకరణ ముగిసినా.. పరీక్షల నిర్వహణ ముందుకు సాగలేదు. అభ్యర్థులు సన్నద్ధతకు సమయం కోరడం, పలు ఇతర కారణాలతో ప్రభుత్వం పరీక్షల షెడ్యూల్‌ను దాదాపు మూడుసార్లు మార్చింది. ఇక 2022 ఏప్రిల్ లో గ్రూప్-1 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిన టీఎస్‌పీఎస్సీ.. అదే ఏడాది అక్టోబర్‌లో ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించింది. డిసెంబర్ నాటికి ఫలితాల ప్రకటనతోపాటు 1:50 నిష్పత్తిలో మెయిన్స్‌కు అభ్యర్థులను కూడా ప్రకటించింది. కానీ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంతో ఆ గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దయింది. గత ఏడాది జూన్‌లో మరోమారు ప్రిలిమ్స్‌ను నిర్వహించినా.. పరీక్షల నిర్వహణలో లోపాలపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించగా.. రెండోసారి కూడా రద్దయింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఏర్పాటైన కొత్త ప్రభుత్వం దీనిపై దృష్టిపెట్టింది.

# బిఆర్ఎస్‌లో మరో వికెట్ డౌన్

- బిఎస్పీతో బిఆర్ఎస్ మైత్రిపై ఆగ్రహం
- సిఎం రేవంత్‌ఓ మాజీ ఎమ్మెల్యే కోనప్ప భేటీ

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి6:

తెలంగాణలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు బీఆర్ఎస్‌ను వీడగా.. ఇప్పుడు మరో కీలక నేత పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. సిర్పూరు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పార్టీకి రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. గత ఎన్నికల్లో కోనప్పపై బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పోటీ చేశారు. తన ఓటమికి ప్రవీణ్ కుమార్ కూడా కారణమనే భావన కోనప్పలో ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ తనతో కనీసం మాట మాత్రమైనా చెప్పకుండా పొత్తు నిర్ణయం తీసుకున్నారని అసంతృప్తితో ఉన్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కోనేరు కోనప్ప భేటీ అయ్యారు . మంగళవారం నాడు తన అనుచరులతో రహస్య సమావేశం నిర్వహించిన కోనేరు కోనప్ప.. ఇప్పుడు ఏకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. నేడోరేపో పార్టీకి రాజీనామా చేయాలని భావిస్తున్నారు. అనంతరం ఈ నెల 12వ తేదీన గానీ.. 15వ తేదీన గానీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారని సమాచారం. కోనేరు కోనప్ప బీఆర్ఎస్ పార్టీని వీడటానికి ప్రధాన కారణం బీఎస్పీతో పొత్తు పెట్టుకోవడమే అని ఆయన అనుచరులు చెబుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం తరువాత పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.

# రమాబాయి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి..




➤ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణ కుమారి

**ఖమ్మం, మార్చ్ 6, కెరటం న్యూస్**

మహిళలు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి రమాబాయి , పూలే మహనీయుడు భార్య సావిత్రిబాయి పూలే ను ఆదర్శంగా తీసుకొని తమ భావి జీవితానికి పునాదులు వేసుకోవాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్వర్ణకుమారి , సీనియర్ లెక్చరర్ విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఆధ్వర్యంలో రమాబాయి సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రపై వివిధ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో, విజేతలుగా నిలిచిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం అధ్యక్షురాలు పి ఆర్ దేవీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ.. రమాబాయి సావిత్రిబాయి పూలే జీవితంలో నుండి నేటి మహిళలు నేర్చుకోవాల్సింది ఎంతో ఉందని, వారి జీవిత చరిత్ర స్ఫూర్తితో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. ప్రముఖ వైద్యురాలు, నోడల్ ఆఫీసర్ డాక్టర్ ప్రేమలత ,ఖమ్మం సఖి సెంటర్ అడ్మిన్ సరిత మాట్లాడుతూ మహిళల సమస్యలకు పరిష్కారం సమస్యలను ఎదుర్కోవటమేనని స్పష్టం చేశారు. మహిళలకు ప్రభుత్వపరంగా ఆదుకోవడానికి ఎన్నో చట్టాలు ఉన్నాయని వివరించారు. రమాబాయి సావిత్రిబాయి పూలేలు ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కూడా తమను తాము తీర్చిదిద్దుకోవడమే కాకుండా సమాజాన్ని మార్చడానికి చేసిన కృషి ఎనలేని దన్నారు. ఈ సందర్భంగా సభ వేదికపై ఆశీస్సులు అయిన ప్రముఖులు డాక్టర్స్ స్వర్ణ కుమారి, డాక్టర్ ప్రేమలత ,సీనియర్ లెక్చరర్ విజయలక్ష్మి , సఖి అడ్మిన్ సరిత, అడ్వకేట్, సామాజిక ఉద్యమ కారిని షేక్ నజీమా , జర్నలిస్ట్ మధులత లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి,వారికి మెమొంట్లను బహుకరించారు. తొలుత రమాబాయి, సావిత్రిబాయి, ఫాతిమా షేక్, చాకలి ఐలమ్మ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి ఉపేంద్ర బాయ్ , సంఘం నాయకులు సత్యవతి ,అనంతలక్ష్మి, రమ్య ,ఝాన్సీ, జ్యోతి, మణీ,సునీత ,నాగలక్ష్మి ,స్పందన ,నాగేంద్ర ,భవాని, పద్మ ,ప్రసన్న ,విజయ, సరోజిని, ఉష , శ్రీదేవి, త్రివేణి , బద్రు నాయక్ , నరేంద్ర,జంగిపల్లి రవి, రాజేష్ నాయక్, రవీందర్ నాయక్, నాగభూషణం, వీరన్న, ప్రకాష్, మోహన్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## మాయదారి మావోయిస్టులను తరిమికొడదాం అంటూ మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాల్ పోస్టర్లు

**(కెరటం న్యూస్ మార్చి 6 దుమ్ముగూడెం)**

మాయదారి మావోయిస్టులను తరిమికొడదాం ఆదివాసి మహిళా అభివృద్ధికై తోడ్పడదామంటూ మావోయిస్టులకు వ్యతిరేకంగా సీతానగరం , గుబ్బలి మంగి వాగు బ్రిడ్జి పరిసర ప్రాంతాలలో వాల్ పోస్టర్లు వెలిశాయి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వీటిని మంగళవారం రాత్రి ఈ ప్రాంతాలలో వేసి వుంటారని స్థానికులు బావిస్తున్నారు ఈ వాల్ పోస్టర్లలో మావోయిస్టు దళం చర నుండి మహిళల విముక్తికై పోరాడుదాం - మావోయిస్టు దళంలో మహిళలపై లింగ వివక్షకు అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం - మావోయిస్టు దళంలో మహిళలకు వంట పని, బ్యాగులు మోత , నాయకుల వ్యక్తిగత పనికి బానిసలుగా చూసే పద్ధతి నుండి విముక్తికై పోరాడుదాం - విద్యా ఉద్యోగ వ్యాపార అవకాశాలను వాడుకుని ప్రగతి సాధిద్దాం - మహిళ రిజర్వేషన్ ఉపయోగించుకుని నమ్మి పాలకులుగా మారుద్దాం అని వాల్ పోస్టర్లలో పేర్కొని ఉంది ఈ వాల్ పోస్టర్లను ప్రజాస్వామ్య ఆదివాసీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరుతో ఈ పోస్టర్లు వెలిశాయి సహజంగా మావోయిస్టులు గానీ వారి సానుభూతిపరులు గాని ఇలా అర్ధరాత్రి గుర్తు చప్పుడు కాకుండా కొన్ని కొన్ని ప్రాంతాలలో కరపత్రాలు వాల్ పోస్టర్లు వేద జల్లి వెళుతుంటారు కాగా ప్రజాస్వామ్య ఆదివాసి సంఘం పేరుతో బుధవారం వెలిసిన వాల్ పోస్టర్లని కూడా గుట్టు చప్పుడు కాకుండా వీటిని కూడా అర్ధరాత్రి వేళ వేయడంతో స్థానిక ప్రజలలో చర్చి నియాసం కాగా ఇటీవలే కొద్ది రోజుల క్రితం మావోయిస్టులు కూడా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని పీడిత శ్రామిక మహిళలు ఐక్యం కావాలని మహిళా సాధికారికత గురించి పేర్కొంటూ పత్రికా ప్రకటనలు విడుదల చేయగా అదే మహిళల కోసం ప్రజాస్వామ్య ఆదివాసీ సంఘం పేరుతో మహిళా అభ్యున్నతి కోసం వాల్ పోస్టర్లు వేయడంతో స్థానిక ప్రజలు ఈ విషయాలపై ఆసక్తికరంగా చర్చించుకుంటున్నారు



## మధిర లోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ అధినేత పారుపల్లి వెంకటేశ్వరరావు దాతృత్వం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర లోని పీవీఆర్ ఫంక్షన్ హాల్ అధినేత పారుపల్లి వెంకటేశ్వరరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు క్లాసు రూమ్ లో కూర్చోవడానికి డ్యూయల్ డెస్క్ లు లేక ఇబ్బంది పడుతున్నారని గమనించిన వెంటనే ఒక్కొక్కటి 2000/- విలువ ఉండే 30 డ్యూయల్ డెస్క్ లను కాలేజీకి వితరణ గా ఇవ్వడం జరిగింది. ఆవేగాక మరో 30 సుఖమోటో ఫౌండేషన్ వారినుండి ఇప్పించి మొత్తం 60 డ్యూయల్ డెస్క్ లను ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వితరణ గా ఇవ్వడం జరిగింది. వీటితోపాటు విద్యార్థిని విద్యార్థులకు బట్టలు, పెన్నులు, మరియునోట్స్ లు కూడా ఇవ్వడం జరిగింది. తన ఉదారతతో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల కష్టాలను తీర్చిన దాత పివిఆర్ ని ప్రిన్సిపల్ మరియు అధ్యాపక అధ్యాపకేతరబృందం ప్రత్యేకంగా ఏర్పా టుచేసిన ఓ కార్యక్రమంలో ఘనంగా సత్కరించడం జరిగింది. పారుపల్లి వెంకటేశ్వరరావు ఆయన సేవలు మధిర కళాశాల కలకాలం గుర్తుంచుకుంటుందని ప్రిన్సిపాల్ జైదాస్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంబరాన్నింటిన త్రివేణి సంబరాలు





**ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డా.కావ్యచంద్**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ఫన్ఫెస్ట్ పేరుతో జరిగిన పాఠశాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ ఉత్సవాల్లో విద్యార్థినీ విద్యార్థులు జానపద నృత్యాలు వన్ యాక్ట్ ప్లేలు సాంప్రదాయ నృత్యాలు స్కిట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో మానసిక ఎదుగుదల మరియు శారీరక ఎదుగుదల రెండిటిని సమన్వయం చేసుకుంటూ ఉంటేనే వారిలో వికాసం బావుంటుందని సరైన వికాసం జరగాలంటే పిల్లలకు మానసిక శ్రమతో పాటు శారీరక శ్రమ కూడా అవసరమని అది ఆటపాటల ద్వారా అందుతుందని అన్నారు విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కావ్య చందు పసిపిల్లల ఎదుగుదలలో పోషకాహారం యొక్క పాత్ర ఎంతో ప్రముఖమైందని ఇటీవల కాలంలో ఆధునిక పోకడల కారణంగా పిల్లల ఆహారపు అలవాట్లు ఆహార పదార్థాలలో వచ్చిన మార్పులు కారణంగా సరైన ఆహారం అందక ఎదుగుదల లో సమస్యలు ఉన్నాయని వాటిని అధిగమించడం కోసం తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలని ఆటపాటలు వినోద కార్యక్రమాలలో పాల్గొనడం వలన పిల్లల్లో మానసిక శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ గారు పాల్గొని మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో విద్యార్థుల సర్వతోముకు అభివృద్ధి కోసం ఇలాంటి పండుగలు వేడుకలు జరపడం సర్వసాధారణమని అంతేకాక పాఠశాలలో విద్యార్థులకు విద్యావిషయక పరిజ్ఞానంతో పాటుగా జనరల్ అంశాలపై కూడా అవగాహన కల్పించడం కోసం అన్ని రకాల పండుగలు అన్ని రకాల ఉత్సవాలు వేడుకలు నిర్వహించడం జరుగు తుందని తద్వారా విద్యార్థుల్లో మానసిక పరిణితి పెరుగుదలకు తోడ్పాటునందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ త్రివేండ్రీ పాఠశాల సాధించిన విజయాలు త్రివేణి పాఠశాల అధిగమించిన మైలురాళ్లను తల్లిదండ్రులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు విచిత్ర వేషధారణలు నాటికలు నాటకాలు మొదలైనవి అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## ఎల్ఆర్ఎస్ రద్దు చేయాలని బిఆర్ఎస్ ఆందోళన

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ గతంలో యల్.ఆర్.ఎస్ నా ఫీజును అమలు చేసిన సందర్భంగా ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈనాటి మంత్రులు యల్.ఆర్.ఎస్ ఉచితంగా చేయాలి ప్రభుత్వం ఎల్.ఆర్.ఎస్ అడిగిన చెల్లించవద్దని మేము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని ప్రకటన చేశారు. కావున ఆ ప్రకటన కట్టుబడి యల్.ఆర్.ఎస్ రద్దుచేసి మధిర లో పెండింగ్ లో ఉన్నటువంటి 4254 యల్.ఆర్.ఎస్ అప్లికేషన్ను ఉచితంగా రెగ్యులరైజేషన్ చేయవలసిందిగా మధిర బిఆర్ఎస్ పార్టీ తరఫున కోరారుఈ కార్యక్రమం నందు %దీ=చా% పార్టీ టౌన్ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వరరావు, సెక్రెటరీ అరిగ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, సెక్రెటరీ బొగ్గుల భాస్కర్ రెడ్డి ,మధిర సొసైటీ చైర్మన్ బిక్కీ కృష్ణ ప్రసాద్,కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, నాయకులు తోగరు ఓంకార్, మేడికొండ కిరణ్, మాజీ ఎంపిటిసి నాగేశ్వరరావు, ముత్తవరపు ప్యారి, జగన్మోహన్ రావు పాల్గొన్నారు



## నారి శక్తి వందన్ కార్యక్రమంకి అధికసంఖ్యలో పాల్గొన్న మహిళలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారత్ ప్రధాని నరేంద్రమోడీ నారి శక్తి వందన్ కార్యక్రమంలో మహిళలను ఉద్దేశించి మాట్లాడటం జరిగిన సందర్భంగా మధిర మండలం నిదానపురం గ్రామంలో ఏర్పాటు చేసిన స్క్రీన్ తో లైవ్ కార్యక్రమం లో స్థానిక మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ జి మాట్లాడుతు,కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు,వాటి అమలు తీరును వివరించటం జరిగింది.ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు ముఖ్య అతిధి, కొల్లిపాక శ్రీదేవి మహిళా మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు, గుగులోత్ నాగేశ్వరరావు, మండల అధ్యక్షులు, గుండా చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాపట్ల రమేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, మహిళ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కుంచం మల్లేశ్వరి, మండల మహిళ మోర్చా అధ్యక్షులు గుండా శ్రీలక్ష్మి,మహిళ నాయకులు, అమరావది రాజేశ్వరి, కిసాన్ మోర్చా అధ్యక్షులు అమరావది రవీందర్ రెడ్డి, మాన్ కి బాత్ జిల్లా కన్వీనర్, కొప్పు రావూరి రామయోగేశ్వరావు చల్ల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇండ్లస్థలాలు ఇస్తం

## హెచ్‌యూజే డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ ఇండ్లు లేదా ఇండ్ల స్థలాలు ఇస్తామని సమాచారం, రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కాంగ్రెస్ ప్రభుత్వం చూపించనున్నదని చెప్పారు.హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే %--% టీడబ్ల్యూజేఎఫ్) డైరీని బుధవారం మినిస్టర్స్ క్వార్టర్స్‌లోని తన నివాసంలో సంఘం నేతలతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్‌యూజే కార్యవర్గానికి, సభ్యులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు జర్నలిస్టులు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఇండ్లు, ఇండ్లస్థలాలు, ఇతర జర్నలిస్టుల సమస్యలను హెచ్‌యూజే నేతలు మంత్రి దృష్టికి తీసుకుపోయారు. జర్నలిస్టు సమస్యల పరిష్కారం ప్రాధాన్యత అంశంగా ఉందని మంత్రి చెప్పారు. జర్నలిస్టులను సీనియార్టీను



బట్టి వారిని కేటగిరిలు ఏర్పాటు చేసి, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ప్రభుత్వం దృష్టిలో అన్ని జర్నలిస్టు సంఘాలు సమానమేనని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌యూజే అధ్యక్ష, కార్యదర్శులు అరుణ్ కుమార్, బి.జగదీశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, ట్రెజరర్ రాజశేఖర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాధిక, రాష్ట్ర నాయకులు రామకృష్ణ, హెచ్‌యూజే ఉపాధ్యక్షులు బి.దామోదర్, నాగవాణి, రమేష్, వీరేష్, విజయ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇంటిని తీర్చిదిద్దే విషయంలో మహిళలకు వారే సాటి..

**జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర ఐసిడిసిఐ ప్రాజెక్టు కేంద్రం నందు సిడిపిఓ శారద శాంతి అధ్యక్షతన మహిళా సాధికారిక సమానత్వం పై నిర్వహించిన కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారిత, సమానత్వం, వర్క్ ప్లేస్మెంట్ పనివేళ తగ్గింపు, ఇంటిని తీర్చిదిద్దే విషయంలో ఆడవారికి మించిన వారు ఎవరు లేరన్నారు. సిడిపిఓ శారద శాంతి మాట్లాడుతూ లీగల్ అవేర్నెస్, వాలంటీర్లుగా న్యాయపరమైన సలహాలు సూచనలు గురించి మహిళలు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ విషయాలపై అవగాహనను కలిగించారు. ఈ సందర్భంగా బాగా పని చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కొందరికి ప్రశంస పత్రాలను జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతుల మీదుగా అంద చేశారు. ఈ కార్యక్రమానికి ఏడబ్ల్యూ టిఎస్, ఏడబ్ల్యు సహాయకులు హాజరయ్యారు.

# జాతర ఏర్పాట్లలో అధికారులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

శివరాత్రి జాతరకు విచ్చేసి భక్తులకు స్నానములు నీటి ఏద్దడి లేకుండా తగు ఏర్పాట్లు చేసిన కౌన్సిలర్లు కోన ధని కుమార్ , మునుగోటి వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమీషనర్ అహ్మద్ సఫిఉల్లా మరియు మున్సిపల్ ఏఈ నరేష్ రెడ్డి మధిర శివరాత్రి జాతరకు విచ్చేసే భక్తులకు పుణ్య స్నానములు చేయుటకు ఏటువంటి ఇబ్బందులు లేకుండా నీటి ఏద్దటి ఉన్నప్పటికీ భక్తులు ఇబ్బంది పడకుండా మంచి నీటి పైపుల ద్వారా కనెక్షన్ పెట్టి స్నానములకు తగు ఏర్పాట్లు చెయ్యడం జరిగింది. ఈ పనులను దగ్గర ఉండి పరిశీలించిన కౌన్సిలర్లు కోన ధని కుమార్ , మునుగోటి వెంకటేశ్వర రావు , మున్సిపల్ %ూజు% నరేష్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని ద్వంశలపురం గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను రామకృష్ణాపురం ద్వంసలపురం గ్రామస్తులు బుధవారం నాడు అడ్డుకున్నారు. దంశలపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకు విజయవాడ ఖమ్మం రోడ్లకు ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని గత కొంతకాలంగా రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో పోరాటానికి దిగారు . ఈ క్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని సంబంధిత నిర్వాహకులు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు విన్నవించారు. అయినప్పటికీ నేషనల్ హైవే అధికారులు స్థానికుల విన్నపాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా సదరు ప్రాంత ప్రజలకు అన్యాయం చేసే విధంగా బుధవారం నాడు యదేచిగా నిర్మాణ పనులను ప్రారంభించారు.

## వజినేపల్లి నూతనకు అభినందనలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర పట్టణం లడక బజార్ వజినేపల్లి గురునాథం గారి కుమార్తె వజినేపల్లి నూతన ఇటీవల గురుకుల నియామక పరీక్ష ఫలితాలలో ట్రైనింగ్ గ్రాడ్యుయేట్ టీచర్ మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయలుగా ఎంపికైనది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరఫున 18 డివిజన్ నాయకులు మిరియాల కాశీ విశ్వేశ్వరరావు, షేక్ జహంగీర్, బహటం వనజ, మహమ్మద్ రహీం అభినందనలు తెలియజేశారు



# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



(కెరటం న్యూస్- నేలకొండపల్లి 6

ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరట్లగూడెం ఎంపీటీసీ రేగూరి వాసవి అన్నారు. బుధవారం కోరట్లగూడెం ఎంపీటీసీ పరిధిలోని ఆచార్లగూడం గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) నిధుల ద్వారా 28 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. టిఆర్ఎస్ పాలనలో ప్రజలు ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది గంటల వ్యవధిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలను దిగ్విజయంగా ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. అనంతరం ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలను అమలు చేసుకుంటూ అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నారన్నారు. రానున్న కాలంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల కష్టాలు తొలగిపోనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్, మాజీ ఎంపీపీ చిర్రా లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ రేగూరి శ్రావణ్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ మాగం సైదులు, మాజీ వార్డ్ మెంబర్స్ మారుతి గోపి, లిక్కిమల్లేశం, లిక్కి మద్దిరాజు, కొలికపొంగు సీతారాములు, పులిమి వీరారెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

# మండ్రాజుపల్లిలో పిచ్చి కుక్కల స్వైర విహారం

## ఒకేరోజు ఇద్దరు వ్యక్తులు, ఓ గేదెపై దాడి భయాందోళనలో గ్రామస్తులు



(కెరటం న్యూస్- నేలకొండపల్లి 6

నేలకొండపల్లి మండలంలోని మండ్రాజుపల్లి గ్రామంలో పిచ్చి కుక్కలు స్వైర విహారం చేస్తు న్నాయి. బుధవారం గ్రామానికి చెందిన తుమ్మ కొండయ్య, సామల గౌతమీపై కుక్కల గుంపు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. ప్రతిరోజు కుక్కల గుంపు గ్రామంలో వీధుల వెంట బిగ్గరగా అరుస్తూ పశువుల పై కూడా దాడికి దిగాయి. దీంతో ఇంటిలో నుండి వీధుల్లోకి రావాలంటేనే ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. స్కూలుకు వెళ్లే పిల్లలు, చెట్ల కింద సేద తీరే వృద్ధులు కుక్కల స్వైర విహారంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రజలు కుక్క కాటుకు గురికాకుండా ఉండేందుకు గతంలో గ్రామ సర్పంచ్, పాలకవర్గం ఉంటే ప్రజలు తమ భాధలని చెప్పుకునే వారు. వారి పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం పాలన అధికారాలను స్థానిక అధికారులకు అప్పగించింది. వారు తమ విధులు నిర్వర్తిస్తూ, గ్రామాలకు వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను కుక్కల బెడద నుండి కాపాడాలని ఏ ఒక్కరు కుక్క కాటుకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# అనుమతులు లేకుండా మట్టి తవ్వుతున్న రెండు జెసిబిలను 3 ట్రాక్టర్లను సీజ్ చేసిన తాసిల్దార్ చంద్రశేఖర్

(కెరటం న్యూస్ మార్చి 6 దుమ్ముగూడెం)

మండల పరిధి నారాయణరావుపేట గ్రామపంచాయతీ గుర్రాల బైలు గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తవ్వి తరలిస్తున్న రెండు జెసిబిలను మూడు ట్రాక్టర్లను దుమ్ముగూడెం తాసిల్దార్ చంద్రశేఖర్ బుధవారం పట్టుకొని సీజ్ చేశారు ఆక్రమంగా మట్టి తరలిస్తున్నారన్న విషయాన్ని స్థానికులు తహసిల్దార్ చంద్రశేఖర్ కి సమాచారం అందించడంతో హుటా హూటిన ఆ ప్రాంతానికి చేరుకొన్న ఆయన మట్టి తవ్వుతున్న , మట్టి తరలిస్తున్న జెసిబిలను ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్నారు వారి వద్ద ఎటువంటి అనుమతులు లేకపోవడంతో అదుపులోకి తీసుకున్న వాహనాలను దుమ్ముగూడెం తాసిల్దార్ కార్యాలయానికి తరలించి సీజ్ చేశారు సీజ్ చేసిన రెండు జెసిబి లు చత్తీస్గడ్ రాష్ట్రానికి చెందిన వానికి తెలియగా సీజ్ చేసిన మూడు ట్రాక్టర్లు గుర్రాల బయలు నారాయణరావుపేట గ్రామాలకు చెందినవిగా తెలిసింది ఈ కార్యక్రమంలో తహసిల్దార్ చంద్రశేఖర్తో పాటు అర్ఐలు ఆదినారాయణ పూనెం లక్ష్మయ్య సిబ్బంది పాల్గొన్నారు



# తెల్లం వెంకటరావు దిష్టిబొమ్మను దగ్ధం చేయడం పై ఖడన

(కెరటం న్యూస్ మార్చి 6 దుమ్ముగూడెం)

భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మను దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మోత్కూరు శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు బుధవారం మండల కేంద్రంలో లక్ష్మీనగరం బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కి ఎమ్మెల్యే డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు అర్థరహితంగా ఉన్నాయనీ. భద్రాచలం అభివృద్ధి నిధుల కొరకు ముఖ్యమంత్రిని కలిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులకు వచ్చిన ఇబ్బంది ఏమిటనీ ప్రశ్నించారు పొదెం వీరయ్య ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉండి, భద్రాచలం నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో లేనందువలన ప్రజలు తిరస్కరించి డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని గెలిపించుకున్నారని తెలిపారు. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉంది కాంగ్రెస్ నాయకుల చర్యలు ఉన్నాయని అవహేళన చేశారు గిరిజన ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అగ్రవర్ణ నాయకులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు


# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మ దగ్ధం

(కెరటం న్యూస్ మార్చి 6 దుమ్ముగూడెం)

భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం. వీరయ్య పై భద్రాచలం నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రం లక్ష్మీనగరం ఎస్బిఐ సెంటర్లో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు సందర్భంగా వెంకట్రావ్ కి వ్యతిరేకంగా పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు అనంతరం కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు ( అబ్బులు) మాట్లాడుతూ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తమ నోరుని అదుపులో పెట్టుకోవాలని అన్నారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ తో , అధికారులతో గత భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య సరైన సంబంధాలు కలిగి ఉండకపోవడం వలన భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు వ్యాఖ్యానించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు భద్రాచలం అభివృద్ధి కోసం గత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ని కలిసి చర్చించేందుకు ఎన్నిసార్లు ప్రయత్నించినా పోదెం వీరయ్య తో పాటు తన సొంత పార్టీ మంత్రులకు ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్మెంట్ ఇవ్వకుండా నియంతల వ్యవహరించారని నియోజకవర్గ అభివృద్ధికి ఒక పైసా నిధులు కేటాయించలేదని ఆరోపించారు భద్రాచలం గత ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నుండి



పొదెం వీరయ్యని మినహాయిస్తే ఇద్దరు ఎమ్మెల్సీలు ఒక పార్లమెంటు సభ్యురాలు జిల్లా ఇన్చార్జి మంత్రి గత ప్రభుత్వం నుండి ఉండి కూడా భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి ఏమి చేశారని ప్రశ్నించారు ప్రస్తుత తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అందుకే బి అర్ ఎస్ పార్టీ భద్రాచలం ఎమ్మెల్యే అయిన నిన్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ స్వేచ్ఛగా కలిసి భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోస%శీ% మాట్లాడేందుకు కల్పించడమే కాక నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ కూడా ఇచ్చారని ఇది కాంగ్రెస్ పార్టీకి బిఆర్ఎస్ పార్టీకి ఉన్న తేడా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ వైస్ చైర్మన్ దర్శి సాంబశివరావు, , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక వెంకటరమణ రెడ్డి,జిల్లా సోషల్ మీడియా చైర్మన్ కనుబుద్ది దేవా, తోటమల్ల సుధాకర్,గుమ్మడి శ్రీను,కుర్సం మారయ్య రమేష్,వెంకయ్య చౌదరి,మద్ది సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# యాదవ సంఘం అధ్యక్షులుగా చెవుల మహేష్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక..

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

ఈ రోజు గార్ల మండల కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ గార్ల మండల నూతన అధ్యక్షులుగా చెవుల మహేష్ యాదవ్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా గోళ్ళ గణేష్ యాదవ్ ఏకగ్రీవంగా ఏన్నుకున్నారు, ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన యాదవ సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ యాదవ సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజుయాదవ్ మాట్లాడుతూ, యాదవ జాతి అభివృద్ధి కోసం పోరాడ వలసిన అవసరం ప్రతి ఒక్క యాదవునిపై ఉన్నదని యాదవులు ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని,ఐక్యమత్యం తోనే మన జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని యాదవుల రాజ్యాధికారం కోసం మీ వంతు కృషి చేయాలని మన మన బానిసత్వాన్ని మనమే వదులుకోవాలని మన హక్కుల కొరకు మన శక్తినంత కూడ కొట్టుకొని పోరాడాలని, ఓ యాదవ యువత మేలుకో త్వరలో జరగబోయే ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున ఓట్లు వేయడమే కాదు పోటీలో పాల్గొని రాజకీయాల్లో మార్పుకు కృషి చేయాలి అని రాజు యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ మానుకోట పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్దబోయిన రవి యాదవ్ గార్ల మండల గౌరవ అధ్యక్షులు గజ్జి రామయ్య యాదవ్ యాదవ సంఘం నాయకులు పల్లెబోయిన లింగయ్య యాదవ్ దొడ్డ రామయ్య యాదవ్ పల్లెబోయిన మోహన్ యాదవ్ చల్లా వినయ్ యాదవ్ ,తోడేటి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# మహిళా పక్షపాతి నరేంద్ర మోడీ

- కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి,
- మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయరెడ్డి,
- బీజేపీ రాష్ట్ర నాయకులు గోంగూర వెంకటేశ్వర్లు




(కెరటం న్యూస్- నేలకొండపల్లి 6

మహిళా సాధికారత కోసం నిత్యం పాటుపడే మహిళా పక్షపాతి ప్రధాని నరేంద్ర మోడీ అని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి కల్లెం విజయరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు %ణతీ%. గోంగూర వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పాలేరు అసెంబ్లీ నారి శక్తి వందన్ కన్వీనర్ అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన నారిశక్తి వందన్ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 8 మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. డ్వాక్రా మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని, సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాలలో పాల్గొనా లన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహి ళా శక్తికి రాబోయే రోజులలో ఎక్కువ అవకాశాలు కల్పించాలని, భాజపా ప్రభుత్వ కృషి వల్ల నేడు దేశంలోని ప్రతి రంగంలోనూ మహిళలకు కొత్త మార్గాలు ఏర్పడుతున్నాయన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బీజేపీ ప్రభుత్వం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదించడం జరిగిందన్నారు. మహిళ బిల్లు 2028 ఎన్నికల నాటికి అమలవుతుందన్నారు. మహిళా బిల్లు ద్వారా మహిళలకు సమాజంలో అన్ని రంగాలలో అత్యున్నత గౌరవం దక్కుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం మహిళలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. వికసిత్ భారత్ లో మన మాతృమూర్తులు ఒక స్థంభం లాంటి వారని భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళా శక్తికి రాబోయే రోజులలో ఎక్కువ అవకాశాలు కల్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న కొంతమంది మహిళలను బీజేపీ మహిళ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన రమణ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బీజేపీ మండల అధ్యక్షులు మన్నె కృష్ణరావు, జిల్లా నాయకులు కోటి హనుమంతరావు, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, రాష్ట్ర నాయకులు షేక్ షర్ఫుద్దీన్, సయ్యద్ మోహినూద్దీన్, బాజా రామకృష్ణ, మీగడ గోపి నాగరాజు, చల్ల మల్లేష్, కాసాని ఉదయ్, బాజా రామకృష్ణ, గాంధీ, నాగుల్ మీరా, తాటికొండ సరిత, బండి పుల్లమ్మ, సూరిగాన లక్ష్మి, గుండు బుజ్జి, మొక్క మంగమ్మ, మరియమ్మ, రావేలు సుహాసిని, నాగమణి, అంజమ్మ, శాంతయ్య, గురుస్వామి, రవి సునీత, మహిళలు పాల్గొన్నారు.

# హాల్ టికెట్ పేరుతో 10 వ తరగతి విద్యార్థులకు ఇబ్బందులు గురి చేయొద్దు.

## ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి తోకల ఉదయ్ కుమార్...

(కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి)



10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలు హాల్ టికెట్ పేరుతో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఏఐఎస్ఎఫ్ గార్ల మండల కార్యదర్శి తోకల ఉదయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తోకల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ ఫీజుల పేరుతో హాల్ టికెట్ ఇవ్వకుండా, కొన్ని ప్రైవేట్ పాఠశాలలు మొత్తం ఫీజులు కడితేనే హాల్ టికెట్ ఇస్తం అని విద్యార్థులను భయ భ్రాంతులకు గురి చేస్తున్న పాఠశాలల పై ,మరియు అధిక పిజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలల పై జిల్లా ఉన్నత విద్య అధికారులు చొరవ తీసుకొని ప్రైవేట్ పాఠశాలల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పిజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు.. ఎస్సీ ఎస్టీ వెనుకబడిన విద్యార్థులకు ప్రతి ప్రవేట్ పాఠశాలలో 25% ఉచిత విద్యను అందించని పాఠశాలల పై,విద్య హక్కు చట్టాన్ని అమలు చేయని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని, అదే విధంగా పదవ తరగతి పరీక్షలు పూర్తి అవ్వకముందే కొన్ని బడా ప్రైవేట్ కార్పొరేట్, కాలేజీలు అడ్మిషన్ల దందా నిర్వహిస్తున్నారని, ఇప్పటినుండే రంగంలోకి మార్కెటింగ్ టీమ్స్ ఏర్పాటు చేసుకొని మండలాల్లో తిరుగుతూ, ముందస్తు అడ్మిషన్ చేసుకుంటే రాయితీ ఇస్తామని పేరెంట్స్ ను మభ్య పెడుతున్నారనీ, ముందస్తు అడ్మిషన్లు చేయడం నిబంధనలకు విరుద్ధమని అటువంటి కాలేజీలను గుర్తించి గుర్తింపు రద్దు చేయాలని,18 తేదీ నుండి జరిగే 10వ తరగతి సందర్భంగా ప్రతీ పరీక్షా కేంద్రంలో మౌలిక సదుపాయాల కల్పించాలని నిమిషం నిబంధన ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు...



# కోయ చెలకలో గృహ జ్యోతి అమలు

(రఘునాథ పాలెం, కెరటం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం' గృహ జ్యోతి "పథకం ద్వారా 200 యూనిట్ల లోపు ఉచిత కరెంటు కోయచలక గ్రామంలో ప్రారంభించడం జరిగింది ఈ పథకం ద్వారా బలహీన వర్గాలకు ఆర్థిక ఎసులు బాటు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకూరి పూనచందర్రావు ,మాదంశెట్టి హనుమంతరావు చెరుకూరి సీతారాములు , చెరుకూరి ముత్తయ్య మాదంశెట్టి సీతారా ములు , అమరం అప్పారావు , వెంకటేశ్వరరావు మడుపు వీరభద్రం శ్రీనివాసరావు లక్ష్మీనారాయణ హనుమంతరావు సత్యనారాయణ

# పసుపులేటి రామారావు భౌతిక కాయానికి నివాళులు

## ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య...

కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి

గార్ల మండల ఎంపీటీసీ:2 సభ్యులు శ్రీమతి పసుపులేటి సుజాత గారి భర్త కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పసుపులేటి రామారావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు, ఈరోజు గార్ల నుండి హైదరాబాద్ కు చికిత్స కోసం కుటుంబసభ్యులతో వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందారు, రామారావు మృతి చెందిన విషయం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ద్వారా తెలుసుకున్న ఇల్లందు శాసనసభ్యుడు కోరం కనకయ్య, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి గార్లు మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, పార్టీ ఎప్పుడు అండగ ఉంటుందని ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, గార్ల ఎంపిపి బట్టు నాగరాజు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మాలోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్, గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకుల



రామారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ గౌడ్, సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు షేక్ యాకుబ్ పాష, బిక్షపతి గౌడ్, రమేష్, శ్రీకాంత్ మండల నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...




# రేగుల చెలకలో గృహ జ్యోతి అమలు

రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

రేగుల చెలక గ్రామం లో ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అములులో భాగంగా 200 యూనిట్ల లోపు ఉన్న లబ్దిదారులకు ఉచిత కరెంట్ అమలులో భాగంగా బుధవారం రేగులచలక గ్రామంలో 200 యూనిట్లు గృహజ్యోతి '0' బిల్లు స్కీమెను కాంగ్రెస్ పెద్దలతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ నాయకులు యండపల్లి సత్యం యండపల్లి జగన్మోహన్ రావు యండపల్లి వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు